GVMC E-Newsletter



# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- May 2018*



**Honorable Minister for MAUD Dr Narayana reviewing with Municipal Commissioner & staff at GVMC Conference Hall**



**Gvmc commissioner Sri Hari Narayanana and others participating the inauguration by Mla Sri Velagapudi ramakrishnababu at Hanumanthuwaka Bridge.**

  

***Honorable Minister of MAUD Sri Narayana briefing the press***

**ఓపెన్ పాయింట్స్ లేకుండా వీధులు పరిశుభ్రంగా ఉంచండి**

- కమిషనర్ హరినారాయణన్

- బిల్డింగ్ డెబ్రిస్‌ను ఎప్పటికప్పుడు తొలగించండి
- రోడ్ మార్జిన్లు పరిశుభ్రంగా ఉంచండి
- వి.ఐ.పి రోడ్‌ను మరింత పరిశుభ్రపరచండి
- ఖాళీస్తంభాలు, ఐరన్ తొలగించండి
- డ్రెయిన్లకు  స్లాబ్స్ వేయండి
- ఫుట్‌పాత్‌లు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలి
- పోస్టర్స్ రహిత నగరంగా తీర్చిదిద్దండి

జివియంసి పరిధిలోని 15వ వార్డు లో ఓపెన్ పాయింట్స్ లేకుండా వీధులు పరిశుభ్రంగా ఉంచండని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన 15వ వార్డులో పర్యటించారు. వి.ఐ.పి రోడ్, టింపనీ స్కూల్ రోడ్‌లో బిల్డింగ్ డెబ్రిస్‌ను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. రోడ్ మార్జిన్లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఖాళీ స్తంభాలను తొలగించాలని, బిల్డింగ్ నిర్మాణం కోసం వేసిన ఐరన్‌ను తొలగించి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. డ్రెయిన్లకు శ్లాబ్ వేసి మురుగు బయటకు రాకుండా చూడాలని పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో గోడలపై పోస్టర్స్ అతికించకుండా పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. రోడ్లు, కాలువలు త్రవ్వినపుడు డిస్‌ప్లే బోర్డులు ఉంచాలని ఆదేశించారు. కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా యుజిడి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్రిష్ణమూర్తి, బంగార్రాజు, ఎలక్ట్రికల్ ఏ.ఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం

**- రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు**

- క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు - మార్కుల వెయిటేజ్
- విశాఖను క్రీడా హబ్‌గా రూపొందించాలి
- బీచ్ క్రీడల పోటీలకు ఏర్పాటు
- రూ.86 లక్షలతో మే 14 నుండి జూన్ 5 వరకు వేసవి క్రీడా శిక్షణాశిబిరాలు
- 8000 మంది క్రీడాకారులకు శిక్షణ లక్ష్యం
- 38 క్రీడాంశాలు - 48 చోట్ల శిక్షణ
- జివియంసి ఆధ్వర్యంలో ఏ ఏడాదికి ఆ ఏడాదిప్రోత్సాహం
- నైపుణ్యం పెంపొందించుకొని ఉత్తమ క్రీడాకారులుగా తయారు కావాలి
- 8 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల బాలబాలికలు అర్హులు

క్రీడలను, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జివియంసి ఆధ్వర్యంలో మే 14 నుండి జూన్ 5వ తేది వరకు 23 రోజులు నిర్వహించే వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు - మార్కుల వెయిటేజ్ ఇవ్వడానికి యోచిస్తున్నట్లు వివరించారు. అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న విశాఖను క్రీడా హబ్‌గా రూపొందించాలని పేర్కొన్నారు. అదేవిదంగా బీచ్ క్రీడలను ప్రోత్సహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. జివిఎంసి ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలుగా వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఆదరణ పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రూ.86 లక్షల వ్యయంతో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను 38 క్రీడాంశాలను ఎనిమిది జోన్లకు చెందిన 48ప్రదేశాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 8-15 సంవత్సరాల వయసు గల 8000 మంది బాలబాలికలకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలలో శిక్షణనిస్తారని పేర్కొన్నారు. బాల్యం నుండి క్రీడలలో శిక్షణనిచ్చి, నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ క్రీడా కారులుగా రూపొందాలని అభిలషించారు.

విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణాశిబిరాలలో శిక్షణనివ్వడం ద్వారా ఉత్తమ క్రీడాకారులుగా రూపొందాలని అభిప్రాయం వ్యక్తం చెశారు. నగరంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్స్ ఎంతో ప్రాచుర్యం పొందుతున్నాయని జివియంసి కమిషనర్ హరినారాయణన్‌కు అభినందించారు.

## <u>నగరంలో 26 చోట్ల అన్న కేంటీన్ల ఏర్పాటు</u>

**- కమిషనర్ హరినారాయణన్**

జివియంసి పరిధిలో 26 చోట్ల అన్న కేంటీన్ల నిర్మాణానికి చర్యలు తీసుకొంటున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జివియంసి అధికారులుతో అన్న కేంటీన్ల ఏర్పాటు పై మంగళవారం సమీక్షించారు. జోన్-1 లో నాలుగు చోట్ల వాంబే కాలనీ, సంయజ్‌గాంధీ కాలనీ, కొమ్మాది, -మారికవలస, ఆరిలోవ లో స్థలాల ఎంపిక జరిగినట్లు పేర్కొన్నారు. రెండవజోన్ కు చెందిన యం.వి.పి, ప్రాంతీయ నేత్ర వైద్యాలయం, చెస్ట్ ఆసుపత్రి, మూడవజోన్‌కు చెందిన కె.జి.హెచ్ గేటు, టర్నర్ చౌల్ట్రీ, ఫ్రుట్ మార్కెట్‌లలో ఏర్పాటు చేస్తారు. నాలుగవ జోన్ నరశింహనగర్, మర్రిపాలెం, గుల్లలపాలెం మార్కెట్, ములగాడ గ్రామం పంప్‌హౌస్ వద్ద, ఐదవజోన్‌లో కూర్మన్నపాలెం, పెదగంట్యాడ, చినగంట్యాడ లలో నిర్మిస్తారు. ఆరవజోన్‌కు చెందిన గోపాలపట్నం, వేపగుంట పాత పంచాయతీ ఆఫీస్, పెందుర్తి, గోపాలపట్నం రైతుబజార్‌లలో ఏర్పాటు చేస్తారు. భీమిలి జోన్‌లో చిట్టివలస, భీమునిపట్నం, అనకాపల్లి జోన్ ఎన్‌టిఆర్ ఆసుపత్రి, ఆర్.టి.సి బస్టాండ్, రైతుబజార్‌లను ఎంపిక చేశారు. అన్న కేంటీన్ల స్థల ఎంపిక జరిగిందని, ఒకటి రెండు చోట్ల ఖరారు చేయవలసి ఉందని తక్షణం స్థల వివాదం లేకుండా చూడాలని పేర్కొన్నారు.

జివియంసి నిర్వహించవలసిన ఫెన్సింగ్ లేదా ప్రహరీనిర్మాణం, గ్రీనరీ, టేప్ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, సివరేజి కనెక్షన్లను సకాలంలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనప్పటికి అన్న కేంటీన్లు పనులు జూన్ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

సమావేశంలో యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్, సిసిపి విద్యుల్లత, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లతోబాటు, అందరు జోనల్ కమిషనర్లు, ఏసిపిలు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఏపిడిలు పాల్గొన్నారు.

## <u>ప్లాస్టిక్ సంచుల వినియోగం అరికడదాం - పర్యావరణాన్ని కాపాడుదాం</u>

**- కమిషనర్ హరినారాయణన్**

- నార, కాగితం, గుడ్డ సంచులు వాడదాం
- ప్లాస్టిక్ వ్యర్థాలు మూగజీవులకు, వాతావరణానికి హానికరం
- మనిషి తలచుకొంటే సాధించలేనిదిలేదు
- ప్రజల ఆలోచనలు, అలవాట్లలో మార్పు రావాలి
- ప్లాస్టిక్ నిషేధం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి
- గవరపాలెం చిన్న రామస్వామి దేవాలయం వద్ద సమావేశం
- స్వచ్ఛ భారత్, ప్లాస్టిక్ రహితంలో అంబాసిడర్లు కీలకం

## <u>గెడ్డలు, కాలువల పూడిక తొలగింపుకు సవివర ప్రతిపాదనలు సమర్పించండి</u>

**- కమిషనర్ హరినారాయణన్**

వర్షాకాలంలో గెడ్డలు, కాలువలు పూడిక తొలగించడానికి ప్రీ మాన్‌సూన్ కార్యాచరణ సవివర ప్రతిపాదనలు సమర్పించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జివియంసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, యుసిడి, ప్రజారోగ్యశాఖ అధికారులతో మంగళవారం వివిధ అంశాలపై సమీక్షించారు. గెడ్డల పూడికతీత పనులను అవసరమైనచోట నిర్వర్తించాలని, పూడికతీత పనులపై ఎటువంటి అపోహలకు తావివ్వరాదని పేర్కొన్నారు. గెడ్డలు పరిశీలించి పనులు నిర్వర్తించాలని, గెడ్డలు క్లియర్‌గా, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మేషిన్లు ఉపయోగించడానికి వీలు లేని చోట మాన్యువల్‌గా పనులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. పనులను సంబంధిత పర్యవేక్షక ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. మే నెల 25 నాటికి గెడ్డల పూడికతీత పనులను ప్రారంభించాలని పేర్కొన్నారు.

అనంతరం అందరికి హౌసింగ్ పి.యం.ఏ.వై (ప్రధానమంత్రి ఆవాస్ యోజన) గృహాల నిర్మాణం గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. పి.యం.ఏ.వై గృహాల లబ్ధిదారుల ఎంపిక, స్లమ్స్ క్లియరెన్స్ పై ప్రత్యేక శ్రద్ధవహించాలని సూచించారు.

సమావేశంలో యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్, సిసిపి విద్యుల్లత, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లతోబాటు, అందరు జోనల్ కమిషనర్లు, ఏసిపిలు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఏపిడిలు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసుకోవాలి

**- కమిషనర్ హరినారాయణన్**

- ఆర్.డబ్ల్యు.ఏ లు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో సహకారం
- ఆర్.డబ్ల్యు.ఏ లతో ప్రతి నెల సమావేశం
- సమస్యలు తెలియజేయండి - పరిష్కారం పొందండి
- పార్కులు, రోడ్లు , కాలువల ఏర్పాటు పై విజ్ఞప్తులు
- పార్కులు, రోడ్లు, కాలువల ఏర్పాటు పై కమిషనర్‌కు అభినందనలు
- జూన్ నెలాఖరునాటికి బల్క్ - సెమిబల్క్ యజమానులకు ఇంకుడు గుంతలు తప్పనిసరి

## రోడ్ మార్జిన్స్ ఆక్రమించకుండా చూడండి

- కమిషనర్ హరినారాయణన్

- అశీల్‌మెట్ బార్, హెూటల్ రాజ్ దర్బార్‌లకు జరిమానా
- ఫ్లై ఓవర్ మార్జిన్స్ లో నిలిపిన వాహనాలకు రూ.5000 చొప్పున జరిమానా
- మంచుకొండ జెమ్స్, సంగం -శరత్ రోడ్ మార్జిన్స్ శుభ్రపరచండి
- ఖాళీగా ఉన్న విద్యుత్ స్తంభాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించండి
- గీతా ఇన్ వద్ద యు.జి.డి రీస్టోర్ చేయండి
- డ్రెయిన్స్ కార్నర్లు, మేన్ హెూల్స్ మరమ్మత్తు నిర్వహించండి
- డైమండ్ పార్కులో రెండు విద్యుత్ స్తంభాలు తొలగించండి
- మొక్కలు పెంపకానికి ప్రాధాన్యతనివ్వండి



## పదవీవిరమణ అనంతరం అందరు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలి

- జివియంసి కమిషనర్ హరినారాయణన్

పదవీ విరమణ అనంతరం అందరు ఆరోగ్యంగా సంతోషంగా జీవితం కొనసాగించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో పదిమంది సిబ్బంది పదవీ విరమణ గావించిన వారికి గురువారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సర్వీసులో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. రిటైర్ అయిన వారికి పింఛను బెనిఫిట్స్ సకాలంలో అందేలా చూడాలని కోరారు. సిబ్బంది భాగస్వామ్యం, సేవలుతోనే విశాఖ నగరం స్వచ్ఛనగరంగా రూపొందినట్లు అభిలషించారు. కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి అధ్యక్షతవహించారు. గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు యం.ఆనందరావు, కార్యదర్శి ఎల్.భాస్కరరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం సి.హెచ్.వి.వి.రమణారెడ్డి, పి.ఈశ్వరరావు రెడ్డి, జె.వెంకటరావు, బి.యం.నాయుడు, పి.అప్పలనసరసమ్మ, బి.గంగమ్మ, ఇ.వెంకటస్వామి, బి.ముసలినాయుడు, కె.శంకరరావు, ఆర్.మంగమ్మలను కమిషనర్ సన్మానించారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in